01ATP15F_01ATP15F.qxd 15-11-2024 PM 11:07 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 16 నవంబర్ 2024 పేజీలు : 04


# అకాలవర్షం - అపారనష్టం

-220 హెక్టార్లలో దెబ్బతిన్న మొక్కజొన్న

-రూ.కోటికిపైగా ఆర్థిక నష్టం

-దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు



దెబ్బతిన్న పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

**పుట్లూరు, నవంబర్ 15 ప్రభాతవార్త**

ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. గురువారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులు, వర్షం ఒకేసారి తోడవడంతో రైతులు సాగుచేసిన మొక్కజొన్న, జొన్న, తదితర పంటలు నేలపాలయ్యాయి. ఈ వర్షం కొందరికి సంతోషాన్ని, మరికొందరికి దుఃఖాన్ని మిగిల్చింది. ఆరుగాలం చెమటోడ్చి కష్టపడి పంట సాగుచేస్తే చేతికొచ్చే సమయంలో ప్రకృతి విలయతాండవంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని అరకటవేములు, కడవకల్లు, సూరేపల్లి, చింతకుంట, కందికాపుల, తదితర గ్రామాల్లో దాదాపు 75 మంది రైతులకు చెందిన 220 హెక్టార్లలో మొక్కజొన్న, 20 హెక్టార్లలో జొన్న పంట దెబ్బతిన్నట్లు అధికారులు అంచనావేశారు. దెబ్బతిన్న పంటలను రేకులకుంట సీనియర్ శాస్త్రవేత్తలు నారాయణస్వామి, కిషోర్‌రెడ్డి, వ్యవసాయాధికారి కాత్యాయిని, ఏఇఒ హరి, విహెచ్ఎ ఆదినారాయణ, తదితరులు పరిశీలించారు. పంట నష్టానికి సంబంధించి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని వారు తెలియచేశారు.

# మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలపై పాఠశాల, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి , హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 15 ప్రభాతవార్త**

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురంలోని కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్‌సిఒఆర్‌డి, నార్కో కో ఆర్డినేషన్ సెంటర్, జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్‌పి జగదీష్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని కొన్ని కళాశాలల్లో ప్రహరీక్లబ్‌లు ఫెయిల్ అయ్యాయని వాటికి సంబంధించిన జాబితాను జిల్లా ఎస్‌పి నుండి తీసుకుని విచారణ చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని అలాగే సరైన వారిని నియమించాలని డివిఇఒను ఆదేశించారు. అలాగే ప్రహరీ క్లబ్ ప్రతి ఒక్క ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో నిర్వహించే విధంగా చూడాలన్నారు. నిరంతరం వాటిని నిర్వహించే విధంగా డివిఇఒను నోడల్ అధికారిగా నియమిస్తున్నట్లు తెలిపారు. జరగబోయే పేరెంట్స్ మీటింగ్‌లో తల్లిదండ్రులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియచేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా నిరంతరం పిల్లలను గమనిస్తుండాలన్నారు. అనంతపురంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పర్తిస్థాయి డి-అడిక్షన్ వ్యార్డుకు సంబంధించి నిధుల కొరత వుంటే జిల్లా స్థాయిలో తన దృష్టికి తీసుకరావాలన్నారు. వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సిసి కెమెరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు. పాఠశాలల్లో డ్రాప్ అవుట్‌పిల్లలను స్కూల్‌లోని ప్రహరీక్లబ్బుల ద్వారా గుర్తించాలని వారి జాబితా తయారు చేసి మహిళా పోలీసులకు అందచేయాలన్నారు. విద్యాశాఖకు సంబంధించి డిడి సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, కెజిబివిలు, తదితర ప్రదేశాల్లో ఇంకనూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయా ప్రదేశాలకు సంబంధించిన జాబితాను జిల్లా ఎస్‌పి ఇచ్చారని ఇంకనూ ఏర్పాటు చేయని ప్రదేశాల్లో జనరల్ ఫండ్స్ ద్వారా నిధులను ఏర్పాటు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లా ఎస్‌పి జగదీష్ మాట్లాడుతూ గత నెలలో ఐదు కేసులకు సంబంధించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, మరొక కేసులో 20 మందిని గుర్తించామని, దానిలో 11 మందికి రిమాండ్ తరలించామని, మిగిలిన 9 మంది విద్యార్థులు రెండు కాలేజీలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, కళాశాల యాజమాన్యంకు తెలియచేయడం జరిగిందన్నారు. గురువారం రాత్రి వన్‌టౌన్ పరిధిలో రెండు చిన్న ప్యాకెట్లను గుర్తించడం జరిగిందన్నారు. పాతనేర చరిత్ర కలిగిన వారిని అనుమానితులపై నిఘా వుంచడం జరుగుతుందన్నారు. ఎక్కడ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వాటిని రవాణా చేసినట్లు తెలిసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఒ వసంతబాబు, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్‌పి పిడి శ్రీదేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డిడి నరసింహరావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డివిఇఒ వెంకటరమణనాయక్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిఇఒ, డిటిడబ్ల్యుఒ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు మందుల పంపిణీ





సరుకులు అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ , వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎంపి

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త**

నగరంలోని ఆర్యవైశ్య హాస్టల్‌లోని వృద్ధాశ్రమంలో 80 మంది వృద్ధులకు అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా వృద్ధులకు సంబంధించినటువంటి మందులను, 12 ఆశ్రమాలు సరిపడా మందులను దాదాపు లక్ష రూపాయలు విలువైన మందులను అందజేశారు. ఈ సమావేశంలో నలుగురు వృద్ధులకు ఇయర్‌రింగ్ సమస్య ఉన్న వారికి డాక్టర్‌తో పరిశీలించి హియరింగ్‌హెడ్స్ త్వరలో అందజేస్తామని ఎంపి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ హాజరై ఇలాంటి కార్యక్రమానికి పిలిచినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులకు ఏవైనా అవసరమైతే తప్పకుండా నేను సహాయం చేస్తాను అని తెలియజేశారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని వృద్ధులకు అవసరమైనటువంటి మందులను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. వృద్ధులను ప్రతి ఒక్కరూ తప్పకుండా వృద్ధాప్యంలో పిల్లలు తమ వద్ద ఉంచుకొని, వారి బాగోగులు చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు అధ్యక్షులు నాగభూషణం, వృద్ధాశ్రమ సభ్యులు, వెంకటేష్‌బాబు, సత్యరామ్, శివ రామాంజినేయులు, శంకరప్ప, కృష్ణమూర్తి, మల్లికార్జున, జ్యోతి, మనోజ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి రసీదు పొందిన తరువాత ఇసుకను తీసుకెళ్ళవచ్చు

## - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త

ఇసుక కావలసిన వారు పంచాయతి కార్యదర్శి యాప్‌లో రిజిస్టర్ చేసుకొని, రసీదును పొందిన తర్వాత ఇసుకను తీసుకు వెళ్లవచ్చునని, పోలీస్ వారు అడ్డుకున్నప్పటికీ ఆ రసీదును చూపిస్తే వదిలేస్తారని జిల్లా కలెక్టర్ టీఎస్‌చేతన్ పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానంపై మైన్స్ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం నిర్వహించిన వీక్షణ సమావేశంలో కలెక్టరేట్‌లోని కోర్టు హాలు నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా మైన్స్ అధికారి పెద్దిరెడ్డి లు పాల్గొన్నారు. నదులకు ఆనుకుని ఉన్న గ్రామాలలోని ప్రజల అవసరాలకు ఉచితంగా ఇసుక తీసుకువెళ్లడానికి మండలస్థాయి అధికారి అనుమతులు ఇవ్వాలని ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఇసుక కావాల్సినవారు సంబంధిత గ్రామ సచివాలయంలో ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ పక్కాగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘనకు గురికాకుండా పర్యవేక్షణ పెరగాలన్నారు. డిసెంబర్ 19వ తేదీన మరుగుదొడ్ల దినోత్సవం నేపథ్యంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకునేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈనెల 19 నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు నెలరోజుల పాటు మరుగుదొడ్లు, పరిశుభ్రతపై ప్రజలలో విస్తతమైన అవగాహన కల్పించాలన్నారు. కొత్త మరుగుదొడ్లు మంజూరు చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకుని వారిని గ్రామ పంచాయతీ స్థాయిలో గుర్తించి బహుమతులు ప్రకటించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక లభ్యత ఉన్న రెండు ప్రాంతాలను గుర్తించామని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీకి చెప్పారు. అనంతరం కొన్ని సూచనలు జిల్లా కలెక్టర్ మైనింగ్ అధికారికి సూచించారు.

# కార్తిక పౌర్ణమి రోజున కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త**

విజయవాడలోని కనక దుర్గమ్మ అమ్మవారిని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దర్శించుకున్నారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులు సన్నిహితులతో కలసి శుక్రవారం ఉదయాన్నే ఆలయానికి వెళ్లారు. పండితులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని, ఆలయ ఆవరణంలో అక్కడే కాసేపు గడిపారు. అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే దగ్గుపాటిని ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. కార్తిక పౌర్ణమి అమ్మవారికి ప్రీతి కరమైన శుక్రవారం దుర్గమ్మను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి అంతా మంచి జరగాలని పూజలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి వైపు అడుగులు పడుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రం అన్ని విధాలుగా ముందంజలో ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

# గిరిజనులకు సాగు పట్టాలు ఇవ్వండి

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.



**పుట్టపర్తి టౌన్, నవంబర్ 15 ప్రభాత వార్త**

శ్రీ సత్య సాయి జిల్లాలో చాలా మంది నిరుపేద గిరిజన కుటుంబాలు 50 సంవత్సరాలుగా అటవీ ప్రాంత భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అలాంటి గిరిజన రైతులకు సాగు పట్టాలు మంజూరు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని ఏళ్ళగా సాగు పట్టాలు లేక గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ శుక్రవారం శాసనసభలో ఎమ్మెల్యే ప్రభుత్వానికి విన్నవించారు. గిరిజనుల హక్కు చట్ట ప్రకారం వారికి సాగు పట్టాలు ఇచ్చే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అని పల్లె సింధూర సంబంధిత మంత్రిని అడిగారు. వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులకు ట్రాక్టర్లు, గొర్రెలు, మేకలు , ఆవులు ఇవ్వకుండా కార్పొరేషన్ను గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా గిరిజన తాండాలకు రోడ్లు మంజూరు చేయాలని, గిరిజన కార్పొరేషన్‌కు మళ్లీ పూర్వవైవం తీసుకొచ్చేలా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# కార్తీక పున్నమితో భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

## దీపాలు వెలిగించేందుకు పోటీపడిన మహిళలు







**అనంతపురం, నవంబర్ 15, (ప్రభాతవార్త బ్యూరో)**

కార్తీక పున్నమి పురస్కరించుకొని వివిధ ఆలయాలు భక్తులతో కిటికీటలాడాయి.. ముఖ్యంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో కార్తీక మాసం అందులో పున్నమి కావడంతో మహిళలు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి పూజలు చేసేందుకు పోటీపడ్డారు. మహిళలతో ఆలయాలు కిట కిట లాడాయి.. అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శివాలయం, మంత్రాలయ స్వామి గుడి, రైల్వే పీడ రోడ్ లోని వెంకటేశ్వర స్వామి గుడి, చెరువు కట్ట వద్ద ఉన్న గణపతి గుడి, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయము, వివిధ శివాలయాలు, సాయిబాబా గుడులు, అమ్మవారి గుడులు , తదితర ఆలయాల్లో కార్తీక పున్నమి తో శుక్రవారము భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం మానండి

-స్వచ్ఛ తాడిపత్రికి సహకరించండి

-లేదంటే చర్యలు తప్పవు

-మీరు మారతారా..ఇక్కడి నుండి నన్నే వెళ్లిపొమ్మంటారా

-మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త**

మీ ఇంటిని పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలని, ఇష్టారాజ్యంగా చెత్తను ఎక్కడంటే అక్కడ పడవేయడం మానుకోవాలని లేదంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ చెత్తను తరలించేందుకు మనుషులు దొరకడం లేదని ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రాంతంలో వేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డ్రైనేజీల్లో చెత్తాచెదారం పడవేయకుండా వుండాలన్నారు. ఎవరైనా ఈ పద్దతులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంతో పాటు వారి ఇంటి నీటి సరఫరా, విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. అంతేకాకుండా జరిమానా విధించడంతో పాటు చెత్తను వారి ఇళ్లలోకి వేయడం మరో శిక్షగా వుంటుందని స్పష్టం చేశారు. ప్రజలు వీటిని పాటించి సహకరించకపోతే తాను తాడిపత్రిని వదలి వెళ్లి పోతానన్నారు. ఎప్పటికి తాడిపత్రి స్వచ్ఛ తాడిపత్రిగా పేరు నిలుపుకునేందుకు ఇలాంటి చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సమాచారం కొరకు 9949460228కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

# ఆన్‌లైన్‌లో అనుమతి ఇచ్చిన వాగులు, వంకలు నుంచి ఇసుకను బుక్ చేయడం కొరకు క్రమ పద్ధతి పాటించాలి

## - జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్



అనంతపురం జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్

**అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో**

ఆన్‌లైన్‌లో అనుమతి ఇచ్చిన వాగులు, వంకలు నుంచి ఇసుక బుక్ చేయడం కొరకు క్రమ పద్ధతిపాటించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వాటికి సంబంధించిన వివరాలను తెలియజేశారు.. మొబైల్/కంప్యూటర్/ల్యాప్‌టాప్‌లో ఏదైనా బ్రౌజర్ టైప్ చేయండి, ఎపి సాండ్ మేనేజ్‌మెంట్ సిస్టం ఓపెన్ అవుతుంది, అందులో లోకల్ వినియోగం కన్సంప్షన్ ఉంటుంది, ఆ వెబ్‌సైట్‌లో ఆధార్, మొబైల్ నెంబర్ నమోదు చేయండి, మొబైల్‌కి ఓటిపి వస్తుంది. ఓటిపితోధృవీకరించండి, మీకు ఇసుక కావాల్సిన వివరాలు (ఇంటి నెంబర్, గ్రామం, మండలం, జిల్లా) తదితర వివరాలు నమదు చేయండి, తదుపరి, మీ పంచాయితీ పరిధిలో అనుమతి పొంది ఉన్న వాగులు, వంకలు వివరములు కనిపిస్తాయి. వాటినిఎంచుకోండి, తరువాత రసీదు ఓపెన్ అవుతుంది. మీకు ఆన్‌లైన్ నుంచి వచ్చిన రసీదుని డౌన్‌లోడ్ చేసుకోండి, ఆ రషీదును ఉపయోగించి ఇసుక రవాణా చేయవలెనని తెలిపారు.

# వెంకట సుబ్బయ్యను పరామర్శించిన జడ్పి చైర్‌పర్సన్



వెంకటసుబ్బయ్యను పరామర్శిస్తున్న జడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మ

**అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి వెంకట సుబ్బయ్య శుక్రవారం అస్వస్థకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

02ATP27_02ATP27.qxd 15-11-2024 PM 10:40 Page 1



# శరవేగంగా ఆలయ నిర్మాణ పనులు

**పట్టణం నడిబొడ్డులో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయందాతల సహకారంతో సాగుతున్న పనులు**



ఆలయ నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

**హిందూపురం టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త**

పట్టణంలోని నడిబొడ్డులో ఉన్న గాంధీ కూడలి వద్ద శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఏర్పాటు చేయనున్నారు ఆలయ ఏర్పాటుకు ఇప్పటికే దాతలు పెద్ద ఎత్తున విరాళాలు అందించారు ఇటీవలే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు ఈ క్రమంలో నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి పట్టణంలో ఓ ప్రముఖ ఆలయంగా ఈ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఉండనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఎక్కడ నాణ్యత లోపించకుండా పనులు చేపడుతున్నామని తెలిపారు అంతేకాకుండా ఆలయం మొత్తం రాతితో నిర్మాణం చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఆలయ నిర్మాణానికి ఇప్పటివరకు దాదాపు 50 లక్షల వరకు విరాళాలు వచ్చినట్లు తెలిపారు 2026 వ సంవత్సరంలో ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన చేసి ఆలయ ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు ఆలయ నిర్మాణ పనులలో ఎక్కడ రాజీ పడకుండా ఆలయాన్ని నిర్మిస్తామని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు విరాళాలు ఇచ్చేందుకు మరింత మంది ముందుకు రావాలని తద్వారా పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయవచ్చని తెలిపారు పట్టణ నడిబొడ్డులో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఏర్పాటు చేయడం పట్టణానికే మంచిదని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

# విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ మాజీ చైర్మన్ విరాళం

**హిందూపురం టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త**



కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న అనిల్ కుమార్

పట్టణంలోని సుగురు ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో చేయనున్న విగ్రహ ఏర్పాటుకు హిందూపురం మాజీ మున్సిపల్ చైర్మన్ జేఈ అనిల్ కుమార్ శుక్రవారం 2,07,000 రూపాయలను విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అనిల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ వైసి చంద్రశేఖర్ , రాయల్ గోపాల్ బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు అన్నదానం

**హిందూపురం నవంబర్ 15 ప్రభాతవార్త**



అన్నదానం చేస్తున్న దృశ్యం

పరిగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు బిజెపి నాయకుడు పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ విద్యా ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2018 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం జరుగుతోందని ఇప్పటివరకు 22 వేల మందికి పైగా గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు గర్భిణీ స్త్రీలకు భోజన సదుపాయం కల్పించడం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు

# ఇన్‌చార్జ్ ఏపిఓగా బాధ్యతలు చేపట్టిన పండరీష్

**బ్రహ్మసముద్రం నవంబర్ 15 ప్రభాతవార్త,**



భాధ్యతలు చేపడుతున్న దృశ్యం

మండల ఉపాదిహామి ఇన్‌చార్జ్ ఏపిఓగా టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పండరీష్‌నశుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేస్తున్న ఏపిఓ వ్యక్తిగత కారణాలవలన సెలవుపై వెళ్ళడంతో అదనపు భాధ్యతలు పండరీష్‌కు అప్పగించినట్టు ఎంపిడీఓ నందకిశోర్ తెలిపారు.భాధ్యతలు చేపట్టిన పంధరీష్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# కైరేవు గ్రామ దేవత ప్రతిష్ట మహోత్సవానికి రూ.30వేలు అందించిన ఉమామహేశ్వరనాయుడు

**శెట్టూరు, నవంబర్ 15 ప్రభాతవార్త**



దేవాలయానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఉమామహేశ్వరనాయుడు

మండలంలోని కైరేవు గ్రామంలో గ్రామదేవత శ్రీ మారెమ్మదేవి విగ్రహ, ధ్వజ, శిఖర కలశ ప్రతిష్టకు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసిపి నాయకులు మాదినేని ఉమా మహేశ్వరనాయుడు గ్రామస్తులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన స్వగృహంలో కైరేవు గ్రామస్తులకు రూ.30వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఉమామహేశ్వరనాయుడు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం అందించిన ఉమామహేశ్వరనాయుడుకు గ్రామస్తులు ఉరపత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్ల గంగాధర, బోయ రామాంజి, హనుమంతరాయుడు, మనోహర, పాముల శ్రీరాములు, ఈడిగ గంగాధర, గొర్లయల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో రెండవ రోజు

**తాడిమర్రి, నవంబర్ 15 ప్రభాతవార్త**



పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలో భాగంగారెండవ రోజు శుక్రవారం విద్యార్థులచే పుస్తక ప్రదర్శన, పుస్తక పఠణ కార్యక్రమాన్ని లైబ్రేరియన్ శీనానాయక్ ఆధ్వర్యంలో జరిగింది. కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొని గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేశారు. జాతీయ నాయకులు చరిత్రలను తెలిజేసే పుస్తకానలు స్వామివివేకానంద జీవిత చరిత్రను తదితర విషయాలను ఉపాధ్యాయులు తెలియజేశారు. ప్రతిపుస్తకం విలువైందని, ఆ పుస్తకంలో ఉన్న జ్ఞానాన్ని నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# జిపిడిపిపై సర్పంచులకు అవగాహన

**బ్రహ్మసముద్రం, నవంబర్ 15 ప్రభాతవార్త**



సర్పంచుల ప్రాదేశిక సభ్యులకు అవగాహన కల్పిస్తున్నఎంపిడిఓ నందకిషోర్, ఈఓపిఆర్‌డి రంగనాయకులు

మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నందకిశోర్, ఈఓపిఆర్‌డి రంగ నాయకులు ఆధ్వర్యంలో గ్రామాలలో మౌలిక సదుపాయాలు నిర్వహణ, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, గ్రామ పంచాయితీల పాత్రను అంశాలపై మండల పరిధిలోని సర్పంచులు ప్రాదేశిక సభ్యులకు, మండలం అధికారులకు ప్రత్యేక ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ నందకిషోర్ గ్రామ పంచాయితీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల నిర్వహణ, త్రాగు నీటి వసతి, పారిశుద్ధ్య, అనుఅంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నందకిషోర్, ఈఓఆర్డి రంగనాయకులు సర్పంచులు, ప్రాదేశిక సభ్యులు, పంచాయితీ కార్యదర్శిలు మండల అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కార్తిక పౌర్ణమి

**- రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కంబదూరు మల్లేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**కంబదూరు, నవంబర్ 15 ప్రభాతవార్త**



భస్మాలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తున్న దృశ్యం

శివరాత్రి తరువాత అంతటి పవిత్రంగా భావించే కార్తిక పౌర్ణమిని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శుక్రవారం కన్నుల పండువగా జరుపుకున్నారు. కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని కంబదూరు మల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. అర్చకులు స్వామివారికి కార్తిక పౌర్ణమి పూజలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేల



దీపాలు వెలిగిస్తున్న భక్తులు

సంఖ్యలో ఆలయంలో 365 వత్తులతో కూడిన దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో మల్లేశ్వర స్వామి ఆలయానికి కార్తిక శోభ నెలకొంది. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సంరద్భంగా స్వామివారు భస్మాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తిక పౌర్ణమిలో శివాలయంలో దీపాలు వెలిగిస్తే పాపాలు తొలగిపోయి మంచి క లుగుతుందని భక్తుల నమ్మకం. భక్తులకు అన్నదాన కార్యక్రమంతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈఓ దేవదాసు మీడియాకు తెలిపారు. ఈ ఆలయం అనంతపురం జిల్లాలో ప్రముఖ శివాలయంగా పేరుగాంచింది.

# కంప చెట్లను తొలగించిన సర్పంచు

**కంబదూరు, నవంబర్ 15 ప్రభాతవార్త**



జెసిబితో కంప చెట్లను తొలగిస్తున్న దృశ్యం

కంబదూరు చెరువు కట్ట సమీపంలో ప్రధాన రహదారికి ఇరువైపులా మలుపు వద్ద కంప చెట్లు పెరగడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం ప్రభాత వార్తలో ప్రచురితం కాగా ఈ కథనాలను స్పందించిన సర్పంచు పద్మావతి తిమ్మప్ప ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డుకి ఇరువైపులా పెరిగిన కంప చెట్లను శుక్రవారం జేసిబి సహాయంతో తొలగింప జేశారు. దీంతో ప్రయాణికులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన..

**కణేకల్లు, నవంబర్ 15 ప్రభాతవార్త:**



పుస్తక ప్రదర్శన దృశ్యం..

కణేకల్లు శాఖా గ్రంథాలయం నందు శుక్రవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వన్నూరుస్వామి మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తోడుక్కో ఒకమంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాటతో పుస్తకం కోనుక్కో అని ఒక మంచి మాటతో పుస్తక విలువలను పుస్తకం అవశ్యకతను గురించి తెలుపుతూ పుస్తకము ఒక మంచి నేస్తం అని పుస్తకాలని చదివే అలవాటు చిన్నప్పటినుండే అలవర్చుకోవాలని, నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని స్కూల్ విధ్యార్థిని విధ్యార్థులకు తెలియజేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్యాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పపుస్తకాలు, విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు, అధ్యాత్మిక పుస్తకాలు, కవితలు కథల పుస్తకాలు, ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి టి వన్నూరుస్వామి ఉపాధ్యాయులు స్కూల్ విధ్యార్థిని విధ్యార్థులు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు

# వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించిన నారాయణపురం వాల్మీకి కుటుంబ సభ్యులు

**కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:**



జ్యోతులు ఎత్తుకొని వాల్మీకి విగ్రహం వద్దకు వెళ్తున్న దృశ్యం.

మండలంలోని నారాయణపురం గ్రామంలో పెద్ద ఎతునతన వాల్మీకి జయంతిని గ్రామ ప్రజలు బంధువులతో కలిసి మహిళలు జ్యోతుల ఎత్తుకొని వాల్మీకి విగ్రహం వద్దకు వచ్చి పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామం పురవీధుల వెంట ర్యాలీగా వెళుతూ వాల్మీకుల ఐఖ్యతను చాటిన నారాయణపురం సర్పంచ్ తలారి సుగుణ వెంకటేశులు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాల్మీకి కుటుంబ సభ్యులు పాల్గొని వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

# జంబుకేశ్వరుని ఆలయంలో కార్తీక లక్షదీపోత్సవం

**రాయదుర్గం, నవంబర్ 15 ప్రభాతవార్త:**



ఆలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు..

పట్టణంలోని కోట ప్రాంతంలో అతివ ప్రాతన దైవాలయమైన జంబుకేశ్వరుని ఆలయంలో మరియు భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న జంబుకేశ్వరునికి అలయ అర్చకులు ఉదయాన్నే సుప్రభాత సేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, కుంకుమార్చన, రుద్రాబిషేకం, ఆకుపూజ, పుష్ప అలంకరణ, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం ఆలయంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు ఆలయంలో కార్తీక దీపాలను వెలగించి, స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి వారు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్ నాగళ్లి రాజుకు ఘన సన్మానం.

**డి.హీరేహాళ్, నవంబర్ 15 ప్రభాతవార్త:**



నాగళ్లిరాజును సన్మానిస్తున్న తెదేపా నాయకులు

మండల సీనయర్ టిడిపి నాయకుడు నాగళ్లి రాజుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పధవి వరించడంతో ఆయనన్ను శుక్రవారం మండల బూత్ కన్వీనర్ కాదులూరు మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ రామాంజినేయులు శుక్రవారం శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. డి.హీరేహాళ్ మండల కేంద్రంలో నాగళ్లి రాజును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం తనదైన శైలిలో అనేక మందికి సేవలు అందించిన నాగళ్లి రాజుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పధవి రావడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఇలాంటి పథవులు మరెన్నో ఆయనకు వరించాలని వారు ఆకాంక్షించారు.

# వార్తా కథనంపై స్పందించిన అధికారులు..

**రాయదుర్గం రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:**



గ్రామస్తులతో మాట్లాడుతున్న వైద్య సిబ్బంది..

నిన్నటి రోజున వార్తా పత్రికలలో డెంగ్యూ జ్వరంతో విధ్యార్థి మృతి అని ప్రచురించిన వార్తపై అధికారులు స్పందించి శుక్రవారం రోజున కాశీపురం మరియు కెంచానపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో వైద్య బృందం మరియు పారిశుద్ధ బృందం గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించి మురికి కాలువ శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లారు అధేవిధంగా వైద్య బృందం వారు గ్రామ ప్రజలకు ఆరోగ్యం మరియు పరిశుభ్రత గురించి, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కుటుంబం మరియు ఇంటి చుట్టూ ఇలా ఉండడం వలన రోగాల బారిన పడకుండా విషజ్వరాలు నుండి బయటపడవచ్చు అన్నారు. ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెండు కేజీల వెండితో నాగాభరణం వితరణ చేసిన రిటైర్ట్ టీచర్ శేషారెడ్డి.

**కణేకల్లు, నవంబర్ 15 ప్రభాతవార్త:**



వెండి నాగాభరణం వితరణ చేస్తున్న రిటైర్డ్ టీచర్ శేషారెడ్డి

శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామికి తిమ్మన ముద్రం నారాయణప్ప కుమారుడు రిటైర్డ్ టీచర్ శేషారెడ్డి స్వామివారికి రెండు కేజీల 16 గ్రాముల బరువుగల వెండి నాగాభరణం చేయించి శుక్రవారం ఆలయ కమిటి అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ, పంచామృతాబిషేకం, రుద్రాభిషేకం, ఆకుపూజ నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వీరస్వామి తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదం వినియోగించారు.

# సేవా భారత్‌ట్రస్ట్ అధ్యక్షులు గంగాధర్‌కు జాతీయ అవార్డు.

**రాయదుర్గం, నవంబర్ 15 ప్రభాతవార్త:**




గంగాధర్‌ను సన్మానిస్తున్న సోమలరాజు ఫౌండేషన్ సభ్యులు

అంతర్జాతీయ గుర్తింపు పొందిన సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం మరియు చిల్డ్రన్స్‌డే సందర్భంగా ప్రతిఫలం ఆశించకుండా సమాజానికి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సేవలకులకు నవంబర్ 14వ తేదీ అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో పిసిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవార్డుల ప్రధానం కార్యక్రమంలో రాయదుర్గం పట్టణానికి చెందిన సేవాభారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ సేవా జాతీయ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ సేవలను గుర్తించి అవార్డును అందించిన సోమలరాజు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మును ముందు మరింతగా సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్‌కు ఘన సన్మానం

**పుట్టపర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త**



సడ్లపల్లి గంగాధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నూతనంగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ నాయకులు సడ్లపల్లి గంగాధరను జర్నలిస్టులు, తెలుగుదేశం నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. పుట్టపర్తిలో శ్రీ సత్య సాయి జిల్లా ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య, కార్యదర్శి డి.బాబుతోపాటు విలేకరులు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు బి.రామాంజనేయులు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రఫీ, తిరుపాలు, షామీర్ భాష, అసిన్, చిన్న కుళ్ళయప్ప, వినియోగ దారుల సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ వారి మిత్ర బృందం కలసి ఘనంగా సన్మానించడం జరిగింది.

# లేపాక్షిలో కార్తీకపౌర్ణమి ప్రత్యేకపూజలు

**లేపాక్షి, నవంబర్ 15 ప్రభాతవార్త**



శ్రీపాపనాశేశ్వరస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీదుర్గా పాపనాశేశ్వరస్వామి వీరభద్రస్వామి దేవాలయంలో శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా విశేషపూజలు నిర్వహించారు. కార్తీకమాసంలోవచ్చే ప్రతి సోమవారంతో పాటు పౌర్ణమి రోజున కూడా ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం రోజున అశేష భక్తజన సందోహం నడుమ మహిళలు కార్తీకదీపాలు వెలిగించి పాపనాశేశ్వరస్వామితో పాటు దుర్గాదేవి, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్తీకదీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గర్భవతులకు చైర్మన్ అన్నదానం

**లేపాక్షి, నవంబర్ 15 ప్రభాతవార్త**



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మండలంలోని 65 మంది గర్భవతులకు డాక్టర్ వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటచిరంజీవి వారికి పలు సూచనలు సలహాలు అందచేశారు. పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డ క్షేమంగా వుంటారని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం రమామణి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కరణం బ్రహ్మానందం ఆధ్వర్యంలో గర్భవతులకు భోజన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఓ సుబ్రమణ్యం, వైద్యసిబ్బంది, రామానందన్ మిత్రమండలి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



భూములను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**గుత్తి, నవంబర్ 15 ప్రభాతవార్త**

గుత్తి-పెండేకల్లు మధ్య ఏర్పాటు చేయనున్న డబుల్‌లైన్ రైల్వేమార్గం ఏర్పాటుకు భూసేకరణ నిమిత్తం శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లి, గుత్తి రెవెన్యూ పరిధిలోని భూములను పరిశీలించారు. ఈ రైలు మార్గాన్ని స్పెషల్ రైలు ప్రాజెక్ట్ కింద చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఓబులేసు, రైల్వే సెక్షన్ అధికారి విమలేష్‌కుమార్, విఆర్‌ఒలు సురేంద్ర, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎస్‌ఐ చర్చి శత వార్షికోత్సవాలు ప్రారంభం



మహిళలు కోలాటం చేస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 15 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో శుక్రవారం సిఎస్‌ఐ చర్చి శత వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చర్చి 1924లో నిర్మాణమై ప్రస్తుతం వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో సిఎస్‌ఐ డయాలసిస్ బిషన్ రెవరెండ్ డాక్టర్ ఐజక్, మైత్రి అధ్యక్షురాలు భారతీ ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు గావించారు. ఏసుప్రభువు నామ కీర్తనతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి పాటలు పాడుతూ కోలాటం నిర్వహించడం ప్రజలను అకట్టుకుంది. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో కోశాధికారి రస్సెల్ కిరణ్, ఫాస్టర్ సాల్మన్, మనోరంజిత, సురేంద్రబాబు, వరప్రసాద్, పాల్, ప్రేమ్‌కిరణ్, బింగి బాబు, విజయ్‌శేఖర్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్త

**బెలుగుప్ప, నవంబర్ 15 ప్రభాతవార్త**



గొర్రెల కాపర్లకు అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారి

మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో గొర్రెలుమేకలు చనిపోతుండటంతో వెంటనే పశువైద్యాధికారి రమేష్ అక్కడికివెళ్లి చనిపోయిన గొర్రెలను చూసి క్రమం తప్పకుండా ఈ సీజనల్ వ్యాధులకు టీకాలు వేసుకోవాలని కాపరులకు సూచించారు. ఈ సీజనల్ వ్యాధుల పట్ల మీరు జాగ్రత్తగా ఉండాలని గొర్రెల పెంపకం దారులకు తెలియజేశారు. చనిపోయిన గొర్రెలను గుంత తవ్వి పాతి పెట్టాలని, ఇతర గొర్రెలకు వ్యాధి సోకకుండా చూడాలని తెలిపారు. ఈ గొర్రెలకు టీకాలు వేయడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు సంక్రమించకుండా ఉంటుందన్నారు. పశుగణ కార్యక్రమంలోఇంటింటికీ వెళ్లి తెల్లపశువులు, నల్లపశువులు, కుక్కలు, కోళ్లు, పందులు, బాయిలర్ కోళ్లు లాంటివాటిని ఇంటింటి సర్వే చేసి వారి వివరాలను సేకరించారు. ఈ వ్యాధులు రావడానికి ముందస్తుగా పారిడ రోగము, బొబ్బు వ్యాధి లాంటివి సంక్రమించడంతో వెంటనే టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఆర్సి లోకాయుక్తలను అమరావతికి తరలించడాన్ని ఆపండి

## - అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి పిలుపు

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సి), లోకాయుక్తలను అమరావతికి తరలించడానికి అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి తీవ్రంగా వ్యతిరేకస్తోందని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఏ దేశమైనా ఏ రాష్ట్రమైనా అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ ద్వారానే ప్రాంతాల మధ్య అసమానతలు తొలగిపోతాయని, శ్రీబాగ్ ఒప్పందం, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్, బోత్సన్ కమిటీ నివేదికలు ఇదివరకే చెప్పి ఉన్నాయన్నారు. రాష్ట్రం చీలిపోయిన తర్వాత ఏపిలో వెనుకబడిన ప్రాంతాల పరిస్థితి ముఖ్యంగా అత్యంత వెనుకబడిన రాయలసీమ పరిస్థితి మూలిగేనక్కపై తాడికాయ పడ్డట్టు అయింది.

నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటగా అధికార ంలోకి వచ్చిన టిడిపి, అమరావతి అభివృద్దే రాష్ట్ర అభివృద్ధిగా ముందుకు పోయింది. తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధి కాదు కదా అమరావతి కూడా ఎక్కడికి వేసిన గొంగడి అక్కడే నిలిచిపోయింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలనే నినాదాన్ని ఎత్తుకొని నిజాయితీగా ప్రయత్నం చేసింది. కానీ తగిన ంత సమయం, కావాల్సినంత డబ్బు, కోర్టులలో వ్యాజ్యాలు వల్ల పూర్తిగా కార్యక్రమం దాల్చలేదు. వికేంద్రీకరణలో భాగంగా వైసిపి ప్రభుత్వం రాయ లసీమలోని కర్నూలులో హైకోర్టును, న్యాయ అకాడమీ లోకాయుక్త, హెచ్ఆర్సిలను ఏర్పాటు చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నం చేసింది. అం దులో లోకాయుక్త, హెచ్ఆర్సిలను ఏర్పాటు చేసింది. మిగిలిన హైకోర్టు, న్యాయ అకాడమీల ఏర్పాటు కోసం కావాల్సిన స్థల సేకరణ కూడా పూర్తి చేసింది. అంతలోనే కొంత మంది కోర్టులలో వ్యాజ్యం వేసి అడ్డుకున్న కారణ ంగా హై కోర్టు, లా అకాడమీ ఏర్పాటు కార్యరూపం దాల్చలేదు. నేడు తిరిగి అధికారం చేపట్టిన టిడిపి కూటమి ప్రభుత్వం వెనుకటిలాగే అమరావతి అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి అనే నినాదంలో భాగంగా ఉన్న ఫలంగా రాయలసీమ నుంచి హెచ్ఆర్సి, లోకాయుక్తలను అమరావతికి తరలించే దుర్మార్గానికి పూను కు న్నారు.



కెవి.రమణ

ఈ చర్యను రాయలసీమ వాసులు జీర్ణించు కోలేరు. అంతేకాకుండా రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులపై దిబ్బ వేశారు. కనీసం హంద్రీ-నీవా, గాలేరు నగరి ప్రాజెక్టులను, అనంతపురం జిల్లా లాంటి ఎడాది జిల్లాలకు ప్రాణప్రదమైన హెచ్ఎల్సి ఆధునీకరణ పనులు, కడప స్టీల్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి కార ణంగా ప్రాంతాల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయి. అందుకే రాయలసీమ ప్రాంత ప్రజ లు ప్రత్యేకంగా రాయలసీమ నినాదాన్ని ఎత్తు కుంటున్నారు. కూటమి ప్రభు త్వం హెచ్ఆర్సి, లోకాయుక్తలను రాయలసీమ హక్కుగా భావించి, అమ రావతికి తరలించడాన్ని వెంటనే ఆపాలి, చంద్రబాబు శ్రీశైలంలో చెప్పిన విధంగా రాయల సీమను రతనాల సీమ వైపు తీసుకు పోయి, రాష్ట్రం మరోసారి చీలికవైపు వెళ్లకుండా చూడాలి, ఈ ప్రాంత ప్రజల ఆవేదన, అసహనాన్ని గమనించాలి, లేకుంటే మరొక్కసారి రాయలసీమ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తుంది. అందులో దగాకోరు ప్రభుత్వాలు దగ్ధమైపోతాయి.

# వివిధ సమస్యల పరిష్కారానికి ఫోర్టో సమావేశం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

ఉపాధ్యాయ భవన్‌లో జిల్లాఫోర్టో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ, రాష్ట్ర గౌరవ సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డిలు మాట్లాడుతూ.. మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కరువు భత్యం బకాయిలు, గత పిఆర్సి బకాయిల చెల్లింపులు త్వరితగతిన చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు మేనేజ్‌మెంట్ వారి పదోన్నతులకు చర్యలు చేపట్టాలని కోరారు. ఏపిజిఎల్ఐపిఎఫ్‌లోన్లు, ఆర్జిత సెలవుల మంజూరుకు త్వరితగతిన పరిష్కారానికి చొరవ చూపాలని విన్నవించారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా ఫోర్టో సెక్రెటరీ జనరల్ గాలి వెంకటనారాయణరెడ్డి, ఫోర్టో నాయకులు ఆదిశేషయ్య, వేణుగోపాల్, పివి.శ్రీనివాసులు, నరసింహారెడ్డి, ప్రభాకర్, కేశవమూర్తి, గోపాల్‌రెడ్డి, క్రిష్ణప్ప, శివయ్య, డెగావత్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఫోర్టో చైర్మన్ శ్రీనివాసులు, జిల్లా ఫోర్టో చైర్మన్‌గా ఏపిఎస్ఎపిఇఎ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులుగా ఎం.లక్ష్మినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌టిఎ రాష్ట్రప్రధాన కార్యదర్శిగా ఎ న్నికైన గాండ్లపర్తి శివానందరెడ్డికి ఫోర్టో నేతలు ఘనంగా సన్మానించారు.



మాట్లాడుతున్న రాష్ట్ర గౌరవ సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి

# సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ల హోదాను, మాతృశాఖలో కలపండి

## - ఇంజినీరింగ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప

కూడేరు, నవంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల ద్వారా ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గ్రామస్థాయి నుంచి ఇంజినీరింగ్ పనులపై పట్టు సాధించడానికి గత ప్రభుత్వం హయాంలో ప్రత్యేకంగా ఇంజినీరింగ్ అసిస్టెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, నూతన ఇంజినీరింగ్ విధానంతో గ్రామస్థాయి నుంచి క్షేత్రస్థాయిలో విప్లవాత్మకమైన మార్పును తీసుకురావడానికి గత ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా ఉన్నతమైన విద్యను టెక్నికల్ కోర్సులతో ఇంజినీరింగ్ వ్యవస్థలో ఎంతో మంది బిటెక్, ఎంటెక్ పూర్తి చేసిన అభ్యర్థులను గ్రామ సచివాలయం ద్వారా ఇంజినీరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. కానీ ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఐదు నెలలు కాలంలో గ్రామ సచివాలయం ఉద్యోగస్తులైన ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఆయా గ్రామ సచివాలయ పరిధిలో ప్రభుత్వం వివిధ రకాల సర్వేలకు ఇంజినీరింగ్ అసిస్టెంట్ వినియోగించడంతో అధిక పనిభారంతో గ్రామస్థాయిలో ప్రభుత్వ సిసి రోడ్ల నిర్మాణం, సిసి డ్రైనేజీల నిర్మాణం హౌసింగ్ తదితర ఇంజినీరింగ్‌కు సంబంధించిన పనులపై శ్రద్ధ వహించలేకపోతున్నామని తద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇంజినీ రింగ్ పనులపై పట్టు కోల్పోతూ నాణ్యతను పర్యవేక్షించలేని స్థాయిలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై అధిక పని భారం మోపడం వల్ల ఇంజినీరింగ్ అసిస్టెంట్ల ఉద్యోగం ఆగమ్య గోచరంగా మారిందని ఇంజినీరింగ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప వ్యాఖ్యానించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై అనేక రకాల సర్వేల పేర్లతో అధిక పనిభారాన్ని తగ్గించి ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించి, ఆరు రకాల ఇంజినీరింగ్ పనులు మాత్రమే శాఖలో కలపాలని లే దంటే గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఉద్యో గం ఆగమ్య గోచరంపై ఉద్యమాలు చేపడుతామని జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మైలారప్ప

## 26న ఉచిత కంటి మెగా వైద్య శిభిరం

పామిడి, నవంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఈ నెల 26న మంగళవా రంఉచిత కంటి మెగా వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం ఆయుష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు శుక్రవారం ప్రభాతవార్తతో తెలిపారు. బెంగుళూరు శంకర్‌కంటి ఆసుపత్రి వైద్య నిపు ణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేసి ఆసు పత్రి వారే ప్రత్యేక బస్సుల్లో బెంగుళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్ల అనంతరం తిరిగి గమ్యస్థా నాలకు చేరుస్తారని తెలియజేశారు. కంటి వైద్య శిభిరానికి హాజరయ్యే వారు ఆధారుకార్డు జిరాక్స్ రెండు పాసుపోర్టు సైజు ఫోటోలు తీసుకుని రావాలని, పామిడి మండల ప్రజలు ఉచిత కంటి మెగా వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకుని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు కోరారు.



డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

## బి.యాలేరులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ధ్వంసం



బి.యాలేరులో ధ్వంసమైన వైఎస్ఆర్ విగ్రహం చెయ్యి



సచివాలయం శిలాఫలకాలును ధ్వంసం చేసిన దుండగులు

ఆత్మకూరు నవంబర్ 15 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటన మండల పరిధిలోని బి.యాలేరు గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి గ్రామంలో గల వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహంపై దాడి చేసి విగ్రహాన్ని చెందిన చెయ్యిను పగలగొట్టారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో గ్రామంలో నిర్మించిన సచివాలయం శిలాఫలకాలును ధ్వంసం చేశారు .ఈ సంఘటనపై బి.యాలేరు వైసీపీ నాయకులు స్థానిక ఆత్మకూరు పోలీసుస్టేషన్ ఎస్ఐ లక్ష్మినారాయణకు సమాచారం చేరవేశారు.పోలీసులు విగ్రహం ధ్వంసమైన ప్రదేశాన్ని పరిశీలించారు.పోలీసుల వద్ద వైసీపీ నాయకులు అదే గ్రామానికి చెందిన వ్యక్తి చిన్నా అనే వ్యక్తి ఈ దాడికి పాల్ప డినట్లు పోలీసులకు తెలియజేశారు. వైసీపీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ లక్ష్మినారాయణ కేసు నమోదు చేశారు.కేసు నమోదు చేసుకొని జరిగిన సంఘటనపై దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.వైఎస్ విగ్రహంపై దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లక్ష్మినారాయణ తెలియజేశారు.

## సివిల్ పరీక్షలకు ఉచిత శిక్షణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విజయవాడ సంచాలకుల వారి ఆదేశాల మేరకు యుపియస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమనరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత గల అనంతపురం జిల్లా వాసులకు వెనుకబడిన తరగతులు బిసి, షెడ్యూల్డ్ కులాలు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు విజయవాడలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అనంతపురం బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బు కొఠారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 24వ తేది లోపల బిసి స్టడీ సర్కిల్ అనంతపురం కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని పేర్కొన్నారు. నవంబర్ 27వ తేది స్క్రీనింగ్‌పరీక్ష నిర్వహించబడును, అందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా విజయవాడలో శిక్షణ ఇవ్వబడును. ఇందులో బిసి, 66శాతం యస్సీ, 20శాతం యసీటి, 14 శాతం రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి బిసి భవన్, గొల్లపూడి, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లాలో ఉచిత శిక్షణ ఉంటుంది అని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 08554-275575, 7799043773లో సంప్రదించాలని తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న పిఆర్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

పిఆర్‌టియు నేతృత్వంలో శుక్రవారం వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఉపా ధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు టి.పురుషోత్తం అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరింప చేసే విధంగా తగిన భవిష్యత్ కార్యచరణను రూపొందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, టి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎ.కేశవరెడ్డి, వైసి.ప్రసాద్‌రెడ్డి, పి.హనుమంతరెడ్డి, బి.ఎమారెడ్డి, ఎస్.రామ్మూర్తి, ఎస్.రామ్మోహన్‌రెడ్డి, కె.ఎల్లప్ప, ఎస్.లక్ష్మి నారాయణ, బి.శ్రీనివా సులు, శ్రీనివాసరెడ్డి, వివిధ మండలాల, రాష్ట్ర, జిల్లా మండల బాధ్యులు విరివిగా పాల్గొన్నారు.

## మీ జీ తెలుగులో..

### ..నార్నె నితిన్, నయన్ సారిక జంటగా నటించిన ఆయ్..

### ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో కొత్త సినిమాతో మీ ముందుకు రాబోతోంది. టాలీవుడ్ యంగ్ హీరో నార్నెనితిన్ ప్రధాన పాత్రలో నటించిన ఆయ్ సిని మాని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించేందుకు సిద్ధమైంది. థియేటర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేసింది. రొమాంటిక్, కామెడి ఎంటర్‌టైనర్ ఆయ్ నవంబర్ 17 ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే..




ఆయ్ సినిమా పోస్టర్

## నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరు కావాలి - ఎంపిడిఓ కుళ్లాయిస్వామి

కూడురు, నవంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మం డల ఎంపిడిఓ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతి నిధులు సర్పంచులు, ఎంపిటిసిలు మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయ అధికారులు తప్పకుండా సమావేశమునకు హాజరు కావానలి తమ వద్ద ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు చేయబోయే సంక్షేమ పథకాఉల, గ్రామాలలో ఉన్నటువంటి పలు సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై పలు సూచనలు తెలియజేయాలని ఎంపిడిఓ కుళ్లాయిస్వామి విలేకరుల సమావేశంలో మండల ప్రభుత్వ సంబంధిత శాఖల అధికారులు మండల ప్రజా ప్రతినిధులను ఆయన కోరారు. ఉదయం 10 గంటలకు సమావేశం కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ కుళ్లాయి స్వామి

# 18 సంవత్సరాలోపు పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా జిల్లాలోని 18 సంవత్సరాలోపు పిల్లలకు వ్యాధులు, వైకల్యాలపై స్క్రీనింగ్ పరీక్షలు చేసి తొలి దశలోనే వ్యాధులను గుర్తించి సేవలించడం లక్ష్యంగా స్క్రీనింగ్ పరీక్షలను జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ విధానం ద్వారా ముందస్తు వ్యాధులను గుర్తించడం, అవసరమైన సంరక్షణ, చికిత్స, మద్దతు, రెఫరల్ చికిత్సకు అనుసంధానించడంపై దృష్టి పెట్టడం జరుగుతుందని ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.నారాయణస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, పోషకాహార, అభివృద్ధి ఆలస్యం, తదితర 44 రకాల తీవ్ర స్థాయిలో వున్న వ్యాధులను గుర్తించడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్మాణాత్మకంగా అమలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని గుర్తించిన పిల్లలకు అత్యవసరమైన స్క్రీనింగ్, మెడికల్ శస్త్రచికిత్సల ద్వారా సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఐసి మేనేజర్ డి.రజిత, తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగాకార్తిక పౌర్ణమివేడుకలు



కార్తిక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

కూడేరు, నవంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధి గాంచిన భక్తుల కొంగు బంగారమైన జోడి లింగాల సంగమేశ్వరస్వామి ఆలయం( శివాలయం)లో శుక్రవారం రోజున కార్తిక పౌర్ణమి పూజలు ఘనంగానిర్వహించారు. అర్చకులు జోడు లింగాల (శివ పార్వతుల)స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. ఆలయాన్ని కూడా విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్తిక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సబ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఘనంగా జ్వాలాతోరణ కార్యక్రమం



జ్వాలాతోరణం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం ఆవరణలో శుక్రవారం రాత్రి జ్వాలాతోరణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గండదీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. గండదీపాన్ని తలపై ఎత్తుకుని మేళతాళాల నడుమ ధ్వజస్తంభం వద్దకు చేరుకుని గండదీపాన్ని అక్కడ వుంచి ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆకాశ దీపోత్సవాన్ని వీక్షించారు. పెద్దఎత్తున భక్తులు కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించారున్నారు. ఇందులో భాగంగా జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో మాధవ్ ఈవెంట్స్ నెల్లూరి వారిచే అతిపెద్ద మ్యూజికల్ ప్రోగ్రాం, క్రాకర్స్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జీవించాలి - ఎస్ఐ



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ ఆంజనేయులు

పెద్దవడుగూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రశాంతంగా జీవించాలని ఎస్ ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని కొండూరు. వీరన్నపల్లి, నాగలాపురం, చిట్టూరు, దిమ్మగుడి గ్రామాల్లో శుక్రవారం ఎస్ఐ గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరూ గొడవలకు పాల్పడకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. పేకాట, మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆయన తెలియచేశారు.

## ఫ్రైడే డ్రైడేపై ప్రజలకు అవగాహన




ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమీషనర్ శివరామకృష్ణ

తాడిపత్రిటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్‌నగర్‌లో ఫ్రైడే డ్రైడేపై మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా కమీషనర్‌తో పాటు వార్డు కౌన్సిలర్ మల్లికార్జున వార్డులో పర్యటిస్తూ నీటి నిల్వ వున్న చోట్ల తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వార్డులో దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వార్డులోని మహిళల వసతి గృహాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



చింతకుంట శివాలయంలో కోటి దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

పుట్లూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. కార్తీకపౌర్ణమి సందర్భంగా మండలంలోని చింతకుంట, పుట్లూరు, తదితర గ్రామాల్లో ఉదయం నుండి శివునికి అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి కోటి దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఏపి రజక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా రామాంజినేయులు

తాడిపత్రిటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవపల్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా తాడిపత్రికి చెందిన బిజెపి ఓబిసి మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ రామాంజినేయులును నియమించారు. రజక సమాజం కొరకు పూర్తి సమ్మకంతో కృషి చేస్తానని తన ఎంపికకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌జీ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రోంగల గోపిశ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రజక కార్పోరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి, బిజెపి కర్నూల్ జిల్లా ఇన్‌చార్జ్ అంకాల్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



రామాంజినేయులు

## ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

అర్హులకు ప్రభుత్వమే ఇంటి స్థలాలతో పాటు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18వతేదీన గ్రామ సచివాలయం వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పెద్దవడగూరు మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకట రాముడుయాదవ్ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ పిలుపు మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లబ్దిదారులతో కలిసి సచివాలయం వద్ద అర్జీలు ఇచ్చి ధర్నా నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరుతో వంకలు, వాగులు, నివాసానికి ఉపయోగపడని ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేయడంతో ఎక్కడ కూడా ఇళ్ల నిర్మాణం జరగలేదన్నారు. కావునా గ్రామాలు, పట్టణాల్లో లబ్దిదారులకు అనుకూలమైన ప్రాంతాల్లో ప్రైవేటు భూములు కొనుగోలు చేసి పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు పక్కా గృహాలను కట్టించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వడుగూరు నారాయణ, హుస్సేన్‌పీరా, రంగనాయకులు, ఓబిరెడ్డి, అల్లాబకాష్, రంగస్వామి, శేషుగోపాల్, నారాయణస్వామి, ముత్యాలురెడ్డి, సుధాకర్‌గౌడ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**పబ్లిక్ నోటీసు**

నా క్లయింటు సూచనల మేరకు మెస్సర్స్ హిందుస్తాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ (A. Govt. of India Enterprise) దాని సీనియర్ రీజినల్ మేనేజరు - రిటైల్, కడప కొత్త IRD, పెదపల్లి గ్రామం, సిద్దవటం మండలం, బాక్రాపేట, కడప ద్వారా ప్రాతినిధ్యం వహిస్తుంది. వై.యస్.ఆర్. జిల్లా నేను ఈ పబ్లిక్ నోటీసును ఈ క్రింది విధంగా జారీ చేస్తాను. శ్రీ యర్రగుంట బాస్కర రెడ్డి తండ్రి వై. ఆదినారాయణరెడ్డి ఈ క్రింద పేర్కొన్న షెడ్యూలు భూమి యొక్క యజమాన్యం స్వాధీనం మరియు అనుభవంలో వున్నారు. నా క్లెయింటు కార్పొరేషన్ శ్రీ యర్రగుంట భాస్కరరెడ్డి నుండి షెడ్యూలు భూమిని లీజుకు తీసుకోవాలని ప్రతిపాదించింది. కాబట్టి షెడ్యూలు భూమిపై ఎవరైన ఏదైన క్లెయిములు లేదా హక్కు టైటిల్ స్వాధీనం లేదా ఆసక్తి మొదలైనవి. కలిగి వుంటే అతని/ఆమె వ్రాత పూర్వక అభ్యంతరాన్ని సపోర్టింగ్ డాక్యుమెంటులతో పాటు సమర్పించాలని ప్రజలకు దీని ద్వారా పిలుపునిచ్చారు. ప్రచురణ తేది నుండి 30 రోజులలోపు సంతకం చేయబడింది మరియు నిర్దీత వ్యవధిలోగా ఎటువంటి అభ్యంతరం రాకపోతే నా క్లయింటు - కార్పొరేషన్ ఎటు వంటి అభ్యంతరాలు లేవని మరియు పేర్కొన్న భూమిని లీజుకు తీసుకుంటుందని మరియు కార్పొరేషన్ తదుపరి అభ్యంతరాలను స్వీకరించదని నిర్ధారిస్తుంది. ఆస్తిని షెడ్యూలు చేయంది అదంతా 1225 చదరపు మీటర్లు విస్తీర్ణంల వున్నభూమి, అనంతపురం జిల్లా రాచనపల్లి గ్రామం, అనంతపూరం రూరల్ మం॥ వద్ద సర్వే నెం: 8-A పైకి ఎ.సి. 5.87 సెంట్లు, **సరిహద్దులు: తూర్పు:** యర్రగుంట భాస్కరరెడ్డి జమీను, **పడమర:** యర్రగుంట భాస్కర రెడ్డి భూమి, **దక్షిణం :** యర్రగుంట భాస్కర రెడ్డి భూమి, **ఉత్తరం :** రోడ్డు.

**యస్. ఆర్.కె. మోహన్**, అడ్వకేట్,
D.No: 14/193, కమలానగర్, అనంతపురం సెల్: 9440787100

04ATP15_04ATP15.qxd 15-11-2024 PM 11:07 Page 1



# మిషన్ శక్తి పథకం ఆడపిల్లలకు రక్షణ

## - భద్రత, సాధికారత కల్పించడానికి అధికారులు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి


హాజరైన అధికారులు


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 15 ప్రభాతవార్త

ఆడపిల్లలకు రక్షణ భద్రత, సాధికారత కల్పించడానికి ఏర్పాటు చేసిన పథకం మిషన్ శక్తి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకమని దీనిని 2011-22 నుండి 2025-26 వరకు 15వ ఫైనాన్స్ కమీషన్ వ్యవధిలో అమలు చేయడానికి మహిళల భద్రత, సాధికారత కోసం ఈ పథకంగా భారత ప్రభుత్వం మిషన్ శక్తి అనే ఇంటిగ్రేటెడ్ మహిళా సాధికారత కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకంలో జిల్లా, బ్లాక్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల వార్షిక కార్యాచరణ ప్రణాళికను జిల్లా కమిటీ సిద్ధం చేసుకోవాలన్నారు. త్రైమాసికానికి ఒకసారి సమావేశాన్ని నిర్వహించాలన్నారు. హింసకు గురైన మహిళలు, హింసకు గురవుతున్న మహిళలు సహాయం కావాల్సిన మహిళలకు పునరావాసం భద్రత కల్పించడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అలాగే మహిళలపై దాడులు జరగకుండా చూడాలని, భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలపై వచ్చే వారికి ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఇవ్వాలని, మహిళలకు భద్రత కల్పించే విధంగా చూడాలని కొత్తగా పెళ్లి అయిన వారు ఉద్యోగ రీత్యా బయట ఉండి చిన్న చిన్న గొడవలతో మహిళా పోలీసుస్టేషన్‌ను ఆశ్రయిస్తే జీవితం గురించి తెలియచేసి వారి మధ్య వున్న అపోహలు తొలగించే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చి మహిళలకు భద్రత కల్పించే విధంగా పోలీసు అధికారులు పనిచేయాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకం మహిళావృద్ధికి తోడ్పడే విధంగా కృషి చేయాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సంబంధించి మహిళలకు శిక్షణ ఇచ్చి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులను ఆదేశించారు. అనంతరం శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆడబిడ్డలపై అత్యాచారం చట్టరీత్యా నేరం అనే పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ప్రభుత్వ , వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబి.దేవి, డివి ఇఒ వెంకటరమణనాయక్, డిఐపిఆర్‌ఓ గురుస్వామిశెట్టి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్....త్వరలోనే సూపర్ 6 పథకాలు అమలు

## న- డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి. ఎం. లక్ష్మీప్రసాద్

అనంతపురం అర్బన్ నవంబరు 15 (ప్రభాతవార్త) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ఉందన్నారు ముఖ్యంగా వ్యవసాయ రంగానికి రైతాంగానికి భారీగా నిధుల కేటాయింపు ఉమ్మడి అనంతపురం జిల్లాకు జీవనాడి అయిన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఈ ఏడాది బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం 822 కోట్ల రూపాయలను కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. అందులో భాగంగా నూతన సంవత్సర కానుకగా జనవరి నెలలో ఉచిత బస్సు హామీని నెరవేర్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు కరువు జిల్లా రైతాంగం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావులకేశవ్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, గత జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత చంద్రబాబునాయుడు ఐదేళ్లలో సాగునీటి రంగానికి దాదాపు 68 వేల కోట్లు ఖర్చు చేయగా జగన్ దాదాపు 37 వేల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు 35 సార్లు, నీటిపారుదలశాఖ మంత్రిగా దేవినేని ఉమా 40 సార్లు అనంతపురం జిల్లాలో పర్యటించారని, ఒకసారి కూడా ముఖ్యమంత్రి హోదాలో జగన్ హంద్రీనీవా ప్రాజెక్టు పురోగతిని సమీక్షించలేదని అన్నారు. మరోవైపు వరదల సమయంలో ప్రతిఏటా కృష్ణానది ద్వారా వందల టిఎంసిల జలాలు సముద్రంలో వృథాగా కలిసిపోతున్నాయని, హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు చేసి, కాంక్రీట్ లైనింగ్ వేసి డిస్ట్రిబ్యూటరీలను నిర్మిస్తే ఉమ్మడి జిల్లాలో 3.45 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు ప్రారంభించిన ఘనత చంద్రబాబుదేనని ఇప్పుడు మళ్ళీ సీఎం అయ్యారు కాబట్టి వీలైనంత త్వరగా హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి కరువు జిల్లాను సుభిక్షం చేస్తారనే నమ్మకం, విశ్వాసం జిల్లా రైతుల్లో మెండుగా ఉందని తెలిపారు.

# శివా...నామ స్మరణతో మారుమ్రోగిన శివాలయం

బుక్కరాయసముద్రం, నవంబర్ 15 ప్రభాతవార్త

ఓం..నమ:శివాయ..హర..హర మహాదేవ శంభోశంకరా అంటూ శివా...నామ స్మరణతో మారుమ్రోగిన శివాలయం, కోరిన కోర్కెలు తీర్చు శ్రీ కాశీవిశ్వనా థుడు కి కార్తీక పౌర్ణమి సందర్భంగ స్వామి వారికి ప్రత్యేక పూజలు, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మకట్ట వద్ద వెలసిన శ్రీ కాశీవి శాలాక్షిసమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి కి కార్తీక పౌర్ణమి సందర్భంగ శ్రీ కాశీవిశ్వనాథుడు కి అన్నాభిషేకం ప్రత్యేకంగ నిర్వహించారు. శ్రీ కాశీవిశాలాక్షి అమ్మవారిని ప్రత్యేకంగ అలంకరించారు. స్వామి వారికి ఉదయం గణపతిపూజ, కళిశపూజ, రుద్రాభిషేకం, పాలాభిషేకం, మహామంగళహారతి ,నక్షత్రహారతి, పంచహారతి నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ అన్నామలైస్వామి తెలిపారు. కార్తీక మాసంలో ప్రతిరోజు పర్వదినమే అయితే ఈ మాసం నెలరోజుల్లో చేసే పూజలన్నింటికి కంటే కార్తీక పౌర్ణమి నాటి పూజకు ఫలితం అదికమంటారు. అగ్నితత్వ్య మాసమైన కార్తీకంలో వచ్చే పౌర్ణమికి చంద్రుని విశేషంగా ఆరాదించాలని మన పూర్వులు చెబుతారు. రోజున సంప్రదాయం ప్రకారం ఉదయమే పుణ్యస్త్రీలు మంగళ స్నానం ఆచరించి ఇంటి ముంగిట రంగవల్లులు దిద్ది పార్వతీపరమే శ్వరులకు ఆహ్వానం పలుకు తారు. సూర్యద యానకి పూర్వమే తులసికోట వద్దగాని శివాలయం లోగాని 365 వత్తులను వెలిగించి కోరిన కోర్కెలు తీర్చుమని భక్తులు ముక్కులు తీర్చుకుంటారు. ఉదయం నుండినే వర్షాన్ని లెక్కచేయకుండ భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. వచ్చిన భక్తులకు అన్నదానకార్యక్రమం నిర్వ హించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండ బారి గేట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, దేవాలయం కమిటి సభ్యులు తదితిరులు పాల్గొన్నారు.


అన్నాభిషేకం రూపంలో దర్శన మిస్తున్న శ్రీ కాశీ విశ్వనాథుడు


సచివాలయం శిలాఫలకాలును ధ్వంసం చేసిన దుండగులు

# గ్రంథాలయ వారోత్సవాలలో రెండవ రోజు

## ..పుస్తక పఠనం ప్రాముఖ్యత..పుస్తక ప్రదర్శన..మాద ద్రవ్యాలపై అవగాహన

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

57వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవరోజైన శుక్రవారం మహిళా, బాలల గ్రంథాలయంలో పుస్తక పఠనం ప్రాముఖ్యత, పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ, లెక్చరర్ మల్లికార్జునలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పి.రమ మాట్లాడుతూ.. శ్రణం, భాషణం, పఠనం, లిఖితం అనే నాలుగు అభివ్యక్తి నైపుణ్యాలలలో పఠన కళ ఒకటి, పుస్తకాలను చదవడటం ఒక కళ, వేగంగా చదవాలి, అర్థం చేసుకుంటూ చదవాలి, ప్రారంభించి కొన్ని పేజీలు చదవగానే అది ఉపయో గపడేదేనా, కాలక్షేపానికి అన్నది గ్రహించగలగాలి తదితర వాటిపై విద్యార్థులకు, పాఠకులకు పుస్తక పఠన ప్రాముఖ్యతపై వివరించారు. అనంతరం లెక్చరర్ మల్లికార్జున మాదక రదవ్యాలపై అవగాహన కల్పిస్తూ.. మాదకద్రవ్యాల అలవాటుతో పిల్లల భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విని యోగం వల్ల యువత భవి ష్యత్తు నాశనం అవు తుంద న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్ప వాళ్లను చేయాలనే ఆశయంతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు, పాఠ కులు, డిసిఎల్ గ్రంథాలయ సిబ్బంది, మహిళా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.


గ్రంథాలయ కార్యదర్శి రమను సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధులు బిర్సాముండా జయంతి వేడుకలు

శింగనమల, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో శుక్రవారం ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధులు బిర్సాముండా 150 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎల్‌డిఓ లలితా బాయి, ఎంపిడిఓ నిర్మల కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అత్యంత మారుమూల ప్రాంతమైన గిరిజన గ్రామీణ ప్రాంతం తాండాలో మౌలిక సదుపాయల కోసం ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు ప్రజల నుంచి వారికి కావాల్సిన సదు పాయాలను తెలుసుకున్నట్లు నవంబర్ 15న జాతీయ గౌరవ దివస్‌గా ప్రకటంచడం జరిగిందని, అందులో భాగంగా తాగునీ టి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు, టెలీ కమ్యునికేషన్, ఆరోగ్య సమస్యలు, విదు ్యత్ సౌకర్యం, గృహ నిర్మాణాలు వంటి మౌలిక సదుపాయ లకోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వెంకటలక్ష్మి, తరిమెల వైద్యా ధికారి శంకర్‌నాయక్, మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్, వెటర్నరీ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయుర్వేద వైద్య నిపుణురాలు డా.మాధవి, సిడిపిఓ ఉమా శంకరమ్మ, ఎంఇఓ నరసింహరాజు, మండల అధికా రులు పాల్గొన్నారు.


గ్రామ సభలో మాట్లాడుతున్న డిఎల్‌డిఓ లలితాబాయి


ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

# శ్రీభగవాన్ బిర్సా ముండా చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

కదిరి, నవంబర్ 15 ప్రభాతవార్త:... శ్రీ భగవాన్ బిర్సా ముండా చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు .శుక్రవారం కదిరి పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల నందు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన జన జాతీయ గౌరవ్ దివస్ (గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2024 ) సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వాళ్ళ యొక్క వలస వాద వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా గిరిజన తెగకు చెందిన టువంటి యువకుడు తనకు ఉన్న జ్ఞానంతో బ్రిటిష్ వాళ్ళను ఎదిరించిన నాయకుడు భగవాన్ బిర్సా ముండాను స్ఫూర్తిగా తీసుకోవాలని గిరిజన నాయకులకు, గిరిజన విద్యార్థులకు మరియు బాలికలకు సూచించారు. ప్రస్తుత సమయంలో పుస్తకాలకు సంబంధించిన విజ్ఞానం కొరబడుతుందని, పిల్లలు ఎక్కువ సెల్ ఫోన్ వాడకం పై శ్రద్దపెట్టుతున్నారని, స్వాతంత్ర సమరయోధుల వారి జీవిత చరిత్రను నేటి విద్యార్థులు చదివి చైతన్యం కావాలన్నారు. భగవాన్ బిర్సా ముండా (1875 1900) 25 సంవత్సరాల వయస్సులోనే తరతరాల కు స్ఫూర్తి కలిగించి చరిత్రలో నిలిచిరాని, గిరిజన జాతి లో చైతన్యం తెచ్చిన నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నామనీ గుర్తు చేశారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరు గిరిజనుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ధర్తి ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 878 గ్రామాలను, కేంద్ర ప్రభుత్వము ఎంపిక చేసియున్నారని తెలిపారు. ధర్తి ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ క్రింద దేశంలో రాబోవు 5 సంవత్సరములలో గిరిజనులకు 20 లక్షల పక్కా గృహా లు, 2.35 లక్షల గిరిజన కుటుంబాలకు విద్యుదీకరణ, గిరిజన గ్రామాలకు 1000 సంచార మెడికల్ యూనిట్లు, 2 లక్షల మంది గిరిజనులకు ఎఫ్ ఆర్ ఎస్ పట్టాలు, గిరిజన గ్రామాలకు 25 వేల కిమి రోడ్డు సౌకర్యము, 8 వేలు అంగన్వాడీ కేంద్రాలు, గిరిజన విద్యార్థుల కు 1000 వసతి గృహాలు, 29,462 గిరిజన గ్రామాలకు మంచి నీటి సౌకర్యాము, 5 వేల గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యాము, సికిల్ సెల్ వ్యాధి అవగాహన మరియు సామర్థ్య కేంద్రాలు ఏర్పాటు మరియు గిరిజన నై పుణ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి గిరిజన నాయకులైన బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, కారం తమ్మన్నా దొర, గాము ఘంటం దొర, గాము మల్లు దొర, బోనంగి పాండు పడల్, సంకోజి ముకుంద, గోకిరి యో గ్రేసు, కుడుముల పెద్ద బయన్న, హనుమంతప్ప, మర్రి కామయ్య, తం బుర్రయ్య దొర, తగ్గి వీరయ్య దొర, పూలతమ్మయ్య, స్వాతంత్ర సమరయోధులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో పాఠశాల బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరికీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో శర్మ, అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలే నాయక్, జనరల్ సెక్రటరీ చక్రనాయక్, రామానుజన్ నాయక్, సుధీర్ నాయక్, నాయక్ గిరిజన నాయకులు, హెచ్‌ఎం సతీష్, మురళి శ్రీనివాస్, సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అహుడా చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆకుల అశోక్, ఆకుల హరి

అనంతపురం కల్చరల్, నవంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమితులైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌కు ఆ పార్టీ నాయకులు ఆకుల అశోక్, ఆకుల హరి ఆధ్వర్యంలో వీర మహిళలు శుభాకా ంక్షలు తెలిపారు. శుక్రవారం టిసి వరుణ్ స్వగృహంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో అహుడా పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. టిసి వరుణ్ ఎంతో సమర్థ వంతంగా ఈ సంస్థను ముందుకు నడిపిస్తారని ఆకుల అశోక్, ఆకుల హరి ఆకాంక్షించారు. టిసి వరుణ్ ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని వారు అభిలాషించారు.


శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

# సనపలో శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

ఆత్మకూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని సనప గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్ర ం శివస్వాములు, అయ్యప్ప భక్తులు స్వామి వారి దేవాలయం వద్ద దీపోత్స వం, ప్రాకారోత్స వం, జ్వాలా తోరణ ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్వామి వారి భక్తులు ,గ్రామ ప్రజలుకు అన్నదానం చేశారు.


ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ రామలింగేశ్వర స్వామి

# వైసీపీ నేత బుక్కచెర్ల బెంచి ఆదినారాయణరెడ్డికి మృతికి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డిల నివాళులు

రాప్తాడు, నవంబర్ 15 ప్రభాతవార్త

రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామానికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు బెంచి ఆదినారాయణరెడ్డి ట్రాక్టర్ ట్రాలీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డిలు శుక్రవారం ఆ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్‌ఆర్‌సిపి నేతలు

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన తరిమెల వంశీగోకుల్‌రెడ్డి

శింగనమల, నవంబర్ 15 ప్రభాతవార్త

తాడేపల్లిలోని క్యాంపు కార్యాల యంలో శుక్రవారం వైఎస్‌ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి వైఎస్‌ఆర్‌సిపి నాయ కులు తరిమెల వంశీగోకుల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట మధురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం నియోజక వర్గంలోని వైఎస్‌ఆర్‌సిపి పరిస్థితిపై చర్చించినట్లు పేర్కొన్నారు.


వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో తరిమెల వంశీగోకుల్‌రెడ్డి

# తక్షణమే బకాయిలు వసూలు చేయాలి

## - నగరపాలక సంస్థ కమీషనర్ నాగరాజు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని వివిధ మున్సిపల్ కాంప్లెక్స్ లైన టవర్‌క్లాక్ కాంప్లెక్స్, జూనియర్ కళాశాల కాంప్లెక్స్, పాతూరు కాంప్లెక్స్, సాయినగర్ మున్సిపల్ కాంప్లెక్స్‌లను అనంతపురం నగర కమీషనర్ నాగరాజు, అడిషనల్ కమీషనర్ పివి రామలింగేశ్వర్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎస్‌ఎండి షాకీర్, ఏసిపి శ్రీనివాసులు, ఆర్‌ఓ సతీష్, సుజాత, డిఇఇ ఎఇఇ అందరూ కలిసి షాపు రూములను శుక్రవారం పరిశీలించారు. ఇందులో శిథిలావస్థలో వున్న వాటికి తగు చర్యలు తీసుకోవాలని కమీషనర్ ఆదేశించారు. అలాగే మరమ్మతులు కూడా చేపట్టాలని ఆదేశించారు. హెచ్చు బకాయిలు వున్న బకాయిదారుల నుండి తక్షణమే అద్దెలు వసూలు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని కమీషనర్ ఆదేశించారు.



కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ కమీషనర్ నాగరాజు

# శ్రీబాలాజీ పిజి కళాశాలలో జరిగిన ప్రాంగణ నియామకాలు

## - 22 మంది విద్యార్థులు ఎంపిక

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రం పేటలో గల శ్రీబాలాజీ ఎంబిఎ కళాశాలలో శుక్రవారం జరిగిన ప్రాంగణ నియామకాలలో 150 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రాంగణ నియామకాలకు హాజరు కాగా అందులో 22 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. సాగిలిట్ అనే బహుళ జాతీయ కంపెనీ కళాశాలలో రాత పరీక్ష, బృంద చర్చలు, మౌఖిక ఇంటర్వ్యూ, నిర్వహించి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. తదనంతరం ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా.పల్లె కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. కళాశాలలో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు విద్యార్థులు మరింత సాంకేతికతను పెంపొందించుకోవాలని ఉద్యోగ ప్రాంగణ నియామకాలకు హాజరైన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణ నియామకాల అధికారి బాబాఫకృద్దీన్, డాక్టర్ వాయిదా శివకుమార్, విభాగాధిపతి సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రాగణ నియామకాల్లో ఎంపికైన అభ్యర్థులతో కళాశాల ప్రతినిధులు

# తరిమెలలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ పర్యటన

శింగనమల, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు భాగాన ఉన్న ఖాళీ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకు స్థలాన్ని జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ పరిశీలించారు. ఆయన వెంట శింగనమల తహశీల్దారు బ్రహ్మయ్య, ఆర్‌ఐ హనుమాన్, విఆర్‌ఓ నవీన్‌కుమార్, గ్రామ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.




తరిమెల గ్రామంలో పర్యటిస్తున్న జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ

# కార్తీక పున్నమితో భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు







